
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 29 డిసెంబర్ 2023

# సంక్షేమం అభివృద్ధే... ప్రభుత్వం లక్ష్యం..!

- ఆరు గ్యారెంటీల అమలుకే దరఖాస్తుల స్వీకరణ..
- రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి లో ప్రజా పాలనకు శ్రీకారంచుట్టిన మంత్రి దామోదర్ రాజనర్సింహ పల్లెలు, వార్డులలో పకడ్బందీగా ప్రజాపాలన సభలు భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, అధికారులు ఆరు గ్యారంటీల అమలుకై దరఖాస్తుల స్వీకరణ నిర్వహణ తీరును పర్యవేక్షించిన జిల్లాకలెక్టర్ సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లాలో గురువారం అట్టహాసంగా ప్రారంభించారు.

వివరాలు 2లో

# మా భూములు లాక్కోవద్దు..!

- అధికారుల తీరుపై కన్నెర్ర చేసిన రైతులు
- సర్వేనెంబర్ 27లో ఉద్రిక్తత
- రైతులను అరెస్టు చేసిన పోలీసులు



జిన్నారం మేజర్ న్యూస్:అసైన్డ్ భూములను లాక్కోవద్దంటూ రైతులు ఆందోళనకు దిగారు. జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 27లో 9 ఎకరాల అసైన్డ్ భూములను గత ప్రభుత్వం టీ ఎస్ ఐ పాస్ కింద నాలుగు పరిశ్రమలకు కేటాయించారు.దానికి సంబంధించిన కేసు కోర్టులో ఉన్నదని టీఎస్ ఐపిసిసికి అనుకూలంగా గత నెలలో తీర్పు కూడా వెలువడిందని జిన్నారం తాహసిల్దార్ రవికుమార్ ఆందోళన చేస్తున్న రైతులకు తెలిపారు. 2016లోనే అట్టి భూములను నాలుగు పరిశ్రమలకు కేటాయించినట్లు వెల్లడించారు. అలా కేటాయించిన భూముల్లో బుధవారం అధికారులు రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పరిశ్రమ ప్రతినిధులకు అండగా నిలుస్తూ జెసిబి లతో 9 ఏకరల్లో మట్టి చదును చేసే పనులు ప్రారంభించి బోర్డులు ఏర్పాటు చేశారు.దీంతో కోపద్రిక్తులైన బాధిత రైతులు, మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి దిగారు. కాగా ఈ విషయంపై టిఎస్ఐఐసి మేనేజర్, కమిషనర్ సూరజ్ కుమార్ మాట్లాడుతూ... అన్ని అంశాలు నిబంధన ప్రకారమే జరిగిందని పేర్కొన్నారు. పనులను అడ్డుకునేందుకు మహిళలు, రైతులు ముందుకు రావడంతో బొల్లారం పోలీసులు వారిని నివారించే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. కాగా.. ఆందోళనకారులకు స్థానిక సర్పంచ్ ప్రకాశం చారి, మాజీ సర్పంచ్ నిరుడి శ్రీనివాసు మద్దతుగా నిలిచారు.అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించే సమయంలో భారీ కుంభకోణం జరిగిందని వారు ఆరోపించారు. ఆందోళన చేస్తున్న రైతులు వారి కుటుంబాలకు మద్దతుగా నిలిచిన స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు నారబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అరెస్ట్ అయిన రైతులను పోలీస్ స్టేషన్కు వెళ్లి పరామర్శించారు. పారిశ్రామికవాడలో ఎకర భూమి 8 కోట్లకు పైగా ఉన్న భూముల ధరలను అమాంతం తగ్గించి పారిశ్రామిక యాజమాన్యానికి చౌకగా అమ్మి వేసే కుట్ర జరుగుతుందని నాయకులు ఆరోపించారు. అవసరమైతే దీనిపైన న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైతుల ధైర్యంగా ఉండాలని, రైతులకు అన్యాయం చేస్తే అధికారులను తీరును సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటేష్, సాయి భరత్, రాములు, ధర్మయ్య, శ్రీనివాస్, సత్తయ్య, రైతులు, మహిళలు పాల్గొన్నారు.





# తెలంగాణలో... ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం

- ప్రతి గ్రామంలో దామోదర్ రాజనర్సింహ ముద్ర.
- నన్ను నమ్మి గెలిపించారు మీ సేవలోనే నేనుంటా.

ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభోత్సవంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చి ప్రతి పేదోడికి అండగా నిలుస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిలో దామోదర్ రాజనర్సింహ ముద్ర ఉందని గుర్తు చేశారు. గురువారం అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రారంభించారు.

వివరాలు 2లో

# అర్హులైన లబ్ధిదారులందరికీ... న్యాయం జరగాలి..!

- ప్రజా పాలన గ్రామ సభ ఆరంభంలో సర్పంచ్ మంజుల
- మండలంలో 130 దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు



బెజ్జంకి,సూర్య న్యూస్: ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ఆరు గ్యారంటీల్లో పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరగాలని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ప్రభుత్వాన్ని కోరారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల అవరణంలో సర్పంచ్ మంజుల అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామ సభకు ప్రత్యేక అధికారి రాఘవ రెడ్డి,ఎంపీడీఓ దమ్మని రాము హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన సందేశాన్ని ప్రజలకు వినిపించారు.అనంతరం ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తులను పంపిణీ చేసి కార్యక్రమాన్ని సర్పంచ్ మంజుల ప్రారంభించారు.మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ముక్కీస తిరుపతి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసిల్దార్ శ్యామ్ ప్రారంభించారు.మండల వ్యాప్తంగా అయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సుమారు 130 దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటుచేసినట్టు ఎంపీడీవో దమ్మని రాము తెలిపారు.

వివరాలు 2లో

# సంక్షేమం అభివృద్ధే... ప్రభుత్వం లక్ష్యం..!

- ఆరు గ్యారెంటీల అమలుకే దరఖాస్తుల స్వీకరణ..
- రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి పట్టణంలోని 3వ వార్డులో, చౌటుకూరు మండలం శివ్వం పేట, ఆందోల్ మండలం అల్మాయిపేట, సంగుపేట గ్రామాలలో అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నా, అది అమల్లోకి తెచ్చే బాధ్యత యంత్రాంగానిదని మంత్రి పేర్కొన్నారు.గతంలో ఇందిరమ్మ పేరిట ఏ విధంగా సేవలందించామో, అదేవిధంగా ఇప్పుడూ ప్రజలకు సేవలు అందిస్తామని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. వాటి అమలు కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అందరూ ధరఖాస్తులు నింపి కౌంటర్లలో అధికారులకు అందజేయాలన్నారు. వాటిని పరిశీలించి రాబోయే రోజుల్లో అర్హులకు న్యాయం చేకూరుస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చిందని, అర్హులకు ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు.నేటి నుండి జనవరి 06 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన వారందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఒకవేళ ఈరోజు కార్యక్రమానికి హాజరుకాక, దరఖాస్తు చేసుకోలేని వారు మిగిలిన రోజులలో గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రటరీకి, వార్డులలో ఆయా అధికారులకు అందజేయవచ్చని తెలిపారు.అనంతరం మంత్రి ధరఖాస్తుల స్వీకరణకు కౌంటర్లను ప్రారంభించారు.నేరుగా కౌంటర్ల వద్దకు వెళ్లిన మంత్రి మహిళల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలో నేటి నుండి జనవరి 06 వరకు (8 పని దినాలలో) కొనసాగనున్న ఈ కార్యక్రమం కోసం గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా షెడ్యూల్ ను ఖరారు చేశారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెస్తూ, వారి సమస్యలను పరిష్కరించడం, అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీల ద్వారా లబ్ది చేకూర్చడం, ప్రజలకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత చేకూర్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం ప్రజాపాలన సభలకు ఏర్పాట్లు చేసింది.మహిళలు, దివ్యాంగులకు ప్రతేక కౌంటర్లను ఏర్పాటు చేసారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి అధికార బృందాలు దరఖాస్తులు స్వీకరించాయి. స్వీకరించి, దరఖాస్తుదారులకు రశీదులు అందించారు.దరఖాస్తులను ఎలా పూరించాలనే దానిపై అధికారులు సూచనలు చేయడంతో పాటు అంగన్వాడీలు, విద్యావంతులు, ఇతర సిబ్బంది ద్వారా దరఖాస్తులు పూరించడంలో సహాయ సహకారాలు అందించారు. సభ ప్రారంభమైన వెంటనే అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అన్ని సభలలో ప్రత్యేకించి మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన సభలను క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, రసీదులు అందజేత, ప్రజలకు అందుబాటులో ఉంచిన తాగు నీరు, షామియానాలు,కుర్చీలు వంటి వసతులను పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా పకడ్బందీగా సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆరు గ్యారంటీలలో భాగంగా గృహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి ప్రజలు అధిక సంఖ్యలో దరఖాస్తులను అందించారు. ఆయా సభలలో పాల్గొన్న మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని మంత్రి కోరారు. సంక్షేమాన్ని కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మంత్రి తెలియజేశారు. ఆయా సభలలో పలువురు మహిళలతో మంత్రి ముచ్చటించారు. అల్మాయిపేట ప్రజా పాలన కార్యక్రమం సభలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.సంగారెడ్డి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, ఆర్డీఓ రవీంద్రారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మీ, కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. చౌటుకూరు మండలం శివంపేట గ్రామ సభలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ శరత్, జెడ్పి సీఈవో ఎల్లయ్య, మండల ప్రత్యేక అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, ఆయా అధికారులు పాల్గొన్నారు. ఆందోల్ మండలం అల్మాయిపేట, సంగుపేట గ్రామ సభలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, సీఈఓ ఎల్లయ్య, మెప్మా పీడీ గీత, గ్రామ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం ఎమ్మెల్యే రోహిత్

- కాంగ్రెస్ ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తాం..
- ఎల్లాపూర్ ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రావు



పాపన్నపేట మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లతోపాటు అన్ని హామీలను 100% నెరవేరుస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వెల్లడించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల పరిధిలో ఎల్లాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం పాలన కొనసాగిస్తామని ,అందరి కష్టాలలో పాలుపంచుకునే విధంగా పాలన కొనసాగిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందేలా కృషి చేస్తానని అన్నారు, ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి సంబంధించిన ఏడు చెక్కులను ఆయన చేతుల మీదుగా అందించారు.

## ఎనిమిది రోజులపాటు దరఖాస్తులు స్వీకరిస్తాం : జిల్లా కలెక్టర్ రాజార్షి షా

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా 8రోజుల పాటు 5 పథకాల కు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. ముఖ్యంగా ఈనెల 29వ తేదీ నుండి పెద్ద గ్రామ పంచాయతీలలో ఆరో తేదీ వరకు రోజు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఒక్కో కుటుంబం యూనిట్ గా ఏర్పాటు చేసిన తర్వాత దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. రైతు భరోసా భూమి హక్కు పత్రాలతో పాటు బ్యాంక్, ఆధార్ కార్డు లతో దరఖాస్తు చేసుకున్న తర్వాత వాటిని పరిశీలించి ప్రతి ఒక లబ్ధిదారుడికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా ప్రతిరోజు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

నేటి నుండి ప్రతి గ్రామంలో దరకాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందని అందరూ సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, కొత్తపల్లి రైతు సహకార సంఘం చైర్మన్ రమేష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా పాపన్నపేట ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, ఉప సర్పంచ్ అజయ్ నాయకులు శ్రీధర్, నర్సింలు, ఇంద్రసేనారెడ్డి , శ్రీనివాస్, మల్లప్ప, వెంకటేశ్వర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరగాలి..!



మొదటిపేజీ తరువాయి...

ఉప సర్పంచ్ బండి వేణు, వార్డ్ సభ్యులు లింగాల శ్రీనివాస్,బాలయ్య,అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రనీత్ రెడ్డి,అనిల్,ఆరోగ్యం కేంద్రం సూపర్ వైజర్ సులోచన,ఎఎన్ఎం అనిత ఆశా కార్యకర్తలు 'అంగన్వాడీ ఉపాధ్యాయులు విధుల్లో పాల్గొన్నారు.

### ఇబ్బందులు పడ్డ ప్రజలు..

ప్రజాపాలనలో 5 గ్యారంటీల అమలుకు ప్రభుత్వం స్వీకరిస్తున్న దరఖాస్తుల్లోని వివరాలు పూరించి ధ్రువ పత్రాలు సమర్పించడంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.దరఖాస్తుల్లోని వివరాలను పూరించడంలో అవగాహన లేక కొంత మేరకు ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రభుత్వ సిబ్బంది సహకరించారని ప్రజలు తెలిపారు.

### గ్రామ సభను సందర్శించిన అదనపు కలెక్టర్..

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ టేకు తిరుపతి అధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అకస్మికంగా సందర్శించారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.అనంతరం ప్రజల నుండి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు.ఎంపీడీఓ దమ్మని రాము,ఏఈ చాంద్ పాషా,ఏపీఎం నర్సయ్య హాజరయ్యారు.

# తెలంగాణలో... ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుడు కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని ఇప్పుడు కూడా కాంగ్రెస్సే అభివృద్ధి చేస్తుందని చెప్పారు. మధ్యలో వచ్చిన ఓ పార్టీ తొమ్మిదిన్నర ఏళ్ల పాటు పాలించిన ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తులు చేసుకునేందుకు జనవరి 6వ తేదీ వరకు అవకాశం ఉందని దరఖాస్తులన్నింటిని అధికారులు పరిశీలించి అమలు చేస్తారని చెప్పారు. అనంతరం స్థానికులు మంత్రి దృష్టికి జాతీయ రహదారి విస్తరణలో సర్కారు దావకారణం మండల కార్యాలయాలను తొలగించాల్సి వచ్చిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి అయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిష, ఆర్డీవో అంబదాస్, డిపిఓ సాయిబాబా, జిల్లా ప్రత్యేక అధికారిని శారద, జిల్లా వైద్యాధికారి చందు నాయక్, ఎంపీడీవో శంకర్, తహసిల్దార్ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, జడ్పిటిసి సౌందర్య, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 29 డిసెంబర్ 2023

# అర్హులందరికీ 6 గ్యారంటీలు ప్రభుత్వ

## పథకాల అమలు చేసేందుకే ప్రజా పాలన.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: పేద బడుగు బలహీనవర్గా లు అర్హులైన వారందరికీ 6 గ్యారంటీలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. గురువారం పెద్దశంకరపేట మండల పరిధిలోని బద్దారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.. ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకే ప్రజాపాలన కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు.. అర్హులైన వారందరూ ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు అధికారులకు సమర్పించాలన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.. పెద్ద శంకరంపేట మండలంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో గుర్తించాలని తాసిల్దార్ గ్రేసీ బాయ్ కి సూచించారు.. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే అధికారులు వెంటనే వారికి నోటీసులు అందజేయాలన్నారు.. మహాలక్ష్మి రైతు భరోసా 500 రూపాయలకు సిలిండర్ ఇందిరమ్మ గృహాలు గృహజ్యోతి పథకాలకు సంబంధించి వాటిని అమలుచేసేందుకు గ్రామాలలో అర్హులైన వారందరి నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేటలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ... కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు.. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఎన్నో పరిశ్రమలు .. ఉద్యోగాలు మౌలిక వసతుల కల్పన.. అక్షరాస్యత పెంపొందించడం జరిగిందన్నారు.. ఇందిరమ్మ రాజ్యం పేరుతో గరీబి హఠావో అనే నినాదంతో పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని వివరించారు.. ప్రస్తుతనీ తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణను బి ఆర్ ఎస్ పార్టీ అప్పుల తెలంగాణ మార్చిందని విమర్శించారు... కాగా గురువారం మండల పరిధిలోని బద్దారం మల్కాపురం చిలపల్లి ఆరేపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం అధికారులు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డిఏఓ రవిప్రసాద్.. తాసిల్దార్ గ్రేసీ బాయ్ .. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. ఆర్ ఐ శరణప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ సర్పంచులు నాగమణి విఠల్ గౌడ్ అలుగుల సత్యనారాయణ అంజిరెడ్డి నాయకులు నారా గౌడ్ రాజేందర్ గౌడ్ రాములు గోవిందరావు రోమల సాయిలు రవి తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర హోంమంత్రి అమిషా సమావేశానికి తరలి వెళ్లిన పేట మండల బిజెపి అధ్యక్షుడు.



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లాలోని శ్లోక కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశానికి పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షులు కోణం విట్టల్ గురువారం తరలి వెళ్లారు.లోకసభ ఎన్నికలకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచించినట్లు ఆయన వివరించారు.. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నరేందర్ రెడ్డి తో జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ రవి గౌడ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు..

# అర్హులందరికీ 6 గ్యారంటీలు ప్రభుత్వ

- పథకాలు అమలు చేసేందుకే ప్రజా పాలన..
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీనవర్గాల అర్హులైన వారందరికీ 6 గ్యారంటీలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. గురువారం పెద్దశంకరపేట మండల పరిధిలోని బద్దారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.. ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకే ప్రజాపాలన కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు.. అర్హులైన వారందరూ ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు అధికారులకు సమర్పించాలన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.. పెద్ద శంకరంపేట మండలంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో గుర్తించాలని తాసిల్దార్ గ్రేసీ బాయ్ కి సూచించారు.. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే అధికారులు వెంటనే వారికి నోటీసులు అందజేయాలన్నారు.. మహాలక్ష్మి రైతు భరోసా 500 రూపాయలకు సిలిండర్ ఇందిరమ్మ గృహాలు గృహజ్యోతి పథకాలకు సంబంధించి వాటిని అమలుచేసేందుకు గ్రామాలలో అర్హులైన వారందరి నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేటలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ... కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు.. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఎన్నో పరిశ్రమలు .. ఉద్యోగాలు మౌలిక వసతుల కల్పన.. అక్షరాస్యత పెంపొందించడం జరిగిందన్నారు.. ఇందిరమ్మ రాజ్యం పేరుతో గరీబి హఠావో అనే నినాదంతో పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని వివరించారు.. ప్రస్తుతనీ తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణను బి ఆర్ ఎస్ పార్టీ అప్పుల తెలంగాణగా మార్చిందని విమర్శించారు... కాగా గురువారం మండల పరిధిలోని బద్దారం మల్కాపురం చిలపల్లి ఆరేపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం అధికారులు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డిఏఓ రవిప్రసాద్.. తాసిల్దార్ గ్రేసీ బాయ్ .. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. ఆర్ ఐ శరణప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ సర్పంచులు నాగమణి విఠల్ గౌడ్ అలుగుల సత్యనారాయణ అంజిరెడ్డి నాయకులు నారా గౌడ్ రాజేందర్ గౌడ్ రాములు గోవిందరావు ఆకుల శ్రీనివాస్ రోమాల సాయిలు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ

## కార్యక్రమాన్ని ప్రారంభించిన పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.బొల్లారం పురపాలక సంఘంలో 19 వ వార్డు పోచమ్మ బస్తి,1వ వార్డ్,12వ వార్డ్ లలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. బొల్లారం మున్సిపల్ లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి,ఆర్ ఓ శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి అనిల్ రెడ్డి, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్ బి.సంధ్య జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాండు, రాజు,ఇమ్రాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు,వైద్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, ఏ ఎన్ యం లు స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని శివాలయం టెంపుల్ రోడ్ వద్ద అమీన్ పూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి పార్టీ జెండా పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా 6 గ్యారెంటీ పథకాల అభయ హస్తం కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమని తెలుపుతూ అర్హులైన లబ్ధిదారులందరూ సంక్షేమ పథకాలు పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, పార్టీ చేనేత విభాగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నేత, నాయకులు లక్ష్మీకాంతరావు, భిక్షపతి, చంద్రశేఖర్, శంకరయ్య, సురేష్ నాయక్, పెద్ద మల్లేష్ యాదవ్, చుక్కారెడ్డి, అప్పారావు, ఆశగారి లక్ష్మణ్, బైస కృష్ణ యాదవ్, బిల్లి శ్రీనివాస్ యాదవ్, మస్తాన్ నాయుడు, శ్రీనివాసరావు, ఎల్వర్తి మల్లేష్ యాదవ్, అమీన్పూర్ శ్రీనివాస్, సైదిరెడ్డి, జయవర్ధన్, యాదుల్ , సద్గురు రెడ్డి, సంపత్, గౌస్ బాబా, రాము, పెద్ద లక్ష్మణ్, శ్రీధర్, వినయ్, వెంకటేశ్వర్లు, ఫణీంద్ర మరియు పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



మునిపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటి పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం నాడు మండలంలోని మక్తక్యాసారం, గారపల్లి, కల్లపల్లి బేలూర్,చీలపల్లి గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఎలా జరుగుతుంది.. లబ్దిదారులకు దరఖాస్తు ఫారాలు అందుతున్నాయా.. ఇంకేమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ తహసీల్దార్ తెన్మొళి,ఎంపీడీఓ హరినందన్ రావులు లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు లబ్దిదారులకు నుంచి ఆరు గ్యారంటి పథకాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అధికారులు, ప్రజాప్రతినిధులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దశరథ్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు రసూల్ ,సర్పంచులు మల్లేశం, సుశీలమ్మ, సత్తమ్మ, వీరన్న పాటిల్, మాజీ ఎంపీటీసీలు మనోహర్, వెంకట్రాములు, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, సర్పంచ్ సత్తయ్య



కోహెడ మేజర్ న్యూస్: బస్వాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభయ హస్తం ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ గ్రామ సర్పంచి ఏడ బోయిన సత్తయ్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ కీర్తి సురేష్ గ్రామ సర్పంచి ఏడ బోయిన సత్తయ్య మాట్లాడుతూ..మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకాల కొరకు దరఖాస్తులను గ్రామంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు లో గ్రామ ప్రజలు ఇవ్వాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తాటిపాముల ప్రవీణ్ ఉప సర్పంచ్ పొన్నాల రాధిక ఉపాధ్యక్షులు తాడెం శంకర్ అమరేందర్ రెడ్డి భూపాల్ రెడ్డి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ స్వామి కుర్ర మల్లయ్య సానాది సింగరయ్య వార్డు మెంబర్లు బండి సంపత్ శ్యామల గిరిధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ఎంపీడీవో మధుసూదన్ మజీద్ హుస్సేన్ ఏఈ బి తిరుపతి ఏపీవో జి రంగనాయక ఎంపీ ఓ పి భోగేశ్వర స్వామి అగ్రికల్చర్ ఆఫీసర్ వై శ్రీనివాస్,ఎన్ ఏన్ మహిపాల్ రెడ్డి,అసిస్టెంట్ బి రవి టైపిస్ట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీలలో భాగంగా ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం సిద్దిపేట అర్బన్,రూరల్ మండలాల్లో ప్రారంభమైంది. అర్బన్ మండల పరిధిలోని ఎల్లుపల్లి, కిష్ట సాగర్ గ్రామాలలో, రూరల్ మండల పరిధిలోని బండచెర్ల పల్లి, బుస్సాపూర్, రాంపూర్, చిన్న గుండవెల్లి గ్రామాలలో కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించగా,బండచర్లపల్లి గ్రామంలో ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు ప్రారంభించగా, బస్సాపూర్ గ్రామంలో డీఎఫ్ వో శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయా గ్రామాల గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులను అందించి వాటికి ఏమి జత చేసి ఎలా పూర్తి చేయాలో దరఖాస్తుదారులకు సూచించారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సమ్మిరెడ్డి, రూరల్ ఎమ్మార్వో సలీం, వ్యవసాయ శాఖ అధికారి పరశురాం రెడ్డి, ఎంపీ ఓ లు శ్రీనివాస్ రావు, హరిప్రసాద్, సర్పంచ్ లు వీణ దశరథం, బిక్షపతి, సదాశివ రెడ్డి, రఘోత్తమ్ రెడ్డి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన బొల్లారం విద్యార్థి



జిన్నారం మేజర్ న్యూస్:31వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2023-24 పోటీలకు బొల్లారం ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్థి నవీన్ కుమార్ గౌడ్ ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, పీడి శశిరేఖలు సంయుక్తంగా గురువారం తెలిపారు. ఈనెల 27 నుంచి 29వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని చందిల్ పట్టణంలో జరిగే క్రీడల్లో నవీన్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వివరించారు.జాతీయ స్థాయిలో రాష్ట్రం తరఫున ఎంపికైన విద్యార్థి నవీన్ కుమార్ ను ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు.కాగా ఇప్పటికే క్రీడాకారుడు ఝార్ఖండ్ రాష్ట్రానికి బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు.

## జిన్నారంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాజు గౌడ్, ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్నాటి భాస్కర్, నరేందర్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటిరోజు ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా ప్రత్యేకాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట మండలంలోని ఎల్లారం గ్రామాన్ని సదాశివపేట పట్టణంలోని మొదటి, రెండవ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమాన్ని సదాశివపేట మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు సందర్శించి ప్రజాపాలన కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వారి దరఖాస్తులను తీసుకోవాలని తెలిపారు. రోజు ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సాయంత్రం జిల్లా అధికారులకు తెలుపాలని, అర్హులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో పూజా, తహసిల్దార్ సరస్వతి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఈ.ఓ డి.అంజయ్య, సిఆర్పిలు రాజేశ్వర్, నిరంజన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపల్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

: మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీల దరకాస్తులను తూప్రాన్ మున్సిపల్ పరిధిలో కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ ఆధ్వరంలో స్వీకరించారు.మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గారి ఆదేశానుసారం 16వార్డు లలో దరకాస్తుల స్వీకరణ కార్యక్రమం ఆయా వార్డు అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ శ్రీనివాస్ , జెడ్పీ సీఈవో, డిప్యూటీ తహసీల్దార్ ప్రభు, మెడికల్ సిబ్బంది, కౌన్సిలర్ 9వార్డు రాజు, కౌన్సిలర్లు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో శాంతిని నెలకొల్పడంలో మరియు ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుంది




సంగారెడ్డి మేజర్ న్యూస్ : సమాజంలో జరుగుతున్న అనేక నేరాలను నివారించడంలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటూ పౌరుల భద్రత మరియు శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నది సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా ప్రజలకు మరింత చేరువ అవ్వాలని ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలనే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలిసింగ్, సోషల్ మీడియా మరియు కళాబృందాల ద్వారా లఘు చిత్రాల రూపంలో అవగాహన కల్పిస్తూ జిల్లా ప్రజలను చైతన్య పరుస్తున్నట్లుతెలిపారు మహిళల రక్షణకు పెద్దపీట వేస్తూ జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ లలో షీ-టీం బృందాలను ఏర్పాటు చేశారు మహిళా భద్రతకు భరోసానిస్తూ బాధిత మహిళలకు కొండంత ధైర్యాన్నిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం జరిగింది. వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 360 పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు, మెడికల్ నిర్వహించడం, సిడబ్ల్యూసి ద్వారా భాధిత మహిళలకు షెల్టర్ కల్పించడంతో పాటు భాధిత మహిళలకు రూ:90,50,000/- నష్ట పరిహారం ఇప్పించడం జరిగింది. భరోసా సెంటర్ సిబ్బంది మరింత మెరుగైన సేవలు అందించడానికి గాను నూతన భరోసా భవనాన్ని, మైనర్ బాలబాలికలచే పోలీసు స్టేషన్ కు వచ్చే వారి సహాయార్థం, బాల నేరస్తులు పోలీసు స్టేషన్ కు వచ్చినప్పుడు వారికి పోలీసు స్టేషన్ వాతావరణం కనిపించకుండా "చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్" ను గత అక్టోబర్ నెలలో గౌరవ మాజీ డి.జి.పి శ్రీ అంజనీ కుమార్ ఐ.పి.యస్. గారి చేతులమీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. నేరాల అదుపునకు ప్రత్యేక ప్రణాళికలు వేస్తూ జరిగిన నేరాలను ఛేదించడానికి, నేరాలు జరగకుండా అదుపు చేయడానికి గాను వివిధ గ్రామాలలో, ధాబాల వద్ద, హైవే లపై, పలు ప్రధాన కూడళ్లలో సిసి టీవి లను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 1208 సిసి టీవి లను ఏర్పాటు చేయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో జిల్లా పోలీసు శాఖ సమర్ధవంతంగా విధులు నిర్వహించి, ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర, అంతర్ రాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి విస్తృత స్థాయిలో చెకింగ్ లు చేపట్టి రూ: 3,31,16,303/-, 6966.83-గ్రామ్స్ గోల్డ్, 7458 లీటర్ ల మద్యం, సీజ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు ఎస్పీ గారు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసి అక్రమ గంజాయి సాగు, రావాణాపై, అక్రమ మద్యం అమ్మకాలపై, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై ఉక్కుపాదం మోపుతూ 1258.407 లీటర్ల మద్యం, 313.5 క్వింటాళ్ళ పిడియస్. రైస్, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న 1421 సిలిండర్స్, 634 కిలోల గంజాయి, 8 వేల లీటర్ల అక్రమ డీజిల్, 70 లక్షల విలువ గల ఆల్ప్రాజోలం డ్రగ్ మొదలైనవి సీజ్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం మార్చి నెలలో ప్రారంభించిన న సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన 3082 దరఖాస్తులలో 1298 సెల్ ఫోన్ లను ట్రేస్ చేసి అందులో నుండి 410 సెల్ ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది, బాధితులకు అంధించడం జరిగింది. ఈ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన రూ: 22,71,55,295, నుండి రూ:3,62,31,605 హోల్డ్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు వచ్చిన 19,822 పాస్ పోర్ట్ అప్లికేషన్ లలో 19,427 అప్లికేషన్స్ క్లియర్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

## నంగునూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రిజిస్టర్ను పరిశీలిస్తున్న ఆర్డీవో

మేజర్ న్యూస్, నంగునూర్:- ఆరు గ్యారంటీల పథకం కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం నంగునూరు మండల పరిధిలో రాజగోపాల్ పెట్, ముండ్రాయి, నంగునూరు అక్కన పల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించడం జరిగింది, తహశీల్దార్ అనిల్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 28నుండి జనవరి 6వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుంచి 12గంటల వరకు ఒక గ్రామం, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మరో గ్రామంలో ఏ గ్రామానికి చెందిన వారు అదే గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. నంగునూరు గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన



ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో రమేష్ బాబు , మండల ప్రత్యేక అధికారి రాంగోపాల్ రెడ్డి రాజగోపాల్ పేటలో సందర్శించి దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీల దరకాస్తులను తూప్రాన్ మండల పరిధిలో ఎంపీడీవో అరుంధతి, తాసిల్దార్ విజయలక్ష్మి, ప్రజా పాలన దరఖాస్తుల ఆధ్వరంలో స్వీకరించారు. ఇస్లాంపూర్ , సర్పంచ్ జంగం సుకన్య, వెంకటరత్నాపూర్ వెంకటరామిరెడ్డి, ఇమాంపూర్ సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, ఘనాపూర్ సర్పంచ్ ఉప సర్పంచ్ రవి, వాడు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,




# టీవీఎస్ ఎక్సెల్‌ను వెనుక నుండి ఢీ కొట్టిన లారీ

## అంత్యక్రియలకు వెళుతున్న మహిళ మృతి



చేగుంట మేజర్ న్యూస్ :- మృతి చెందిన బంధువు అంత్యక్రియలలో పాల్గొనేందుకు వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలు ప్రమాదానికి గురైన సంఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందగా ,భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన చేగుంటలో మెదక్ రోడ్డున గురువారం జరిగింది. చేగుంట ఎస్సై హరీష్ గౌడ్ కథనం ప్రకారం చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు బూదయ్య తన భార్య వెంకటమ్మతో టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై చేగుంటలో మృతి చెందిన బంధువు అంత్యక్రియలో పాల్గొనేందుకు బయలుదేరారు. చేగుంట సమీపానికి చేరుకోగానే వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. దాంతో వాహనంపై ఉన్న వెంకటమ్మ (50)రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందింది. బూదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మద్యం మత్తులో డ్రైవర్ లారీ నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటన జరిగే కన్నా ముందు అదే రోడ్డున మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న రాధా స్టీల్ కంపెనీ లో పనిచేసే దేవ బద్రు దేవ్ వాహనంపై శంకరంపేట వైపు వెళ్తుతుండగా ఎదురుగా వస్తున్న అదే లారీ ఢీకొట్టడంతో అతనికి కాలు విరిగింది. సమాచారం అందుకున్న చేగుంట ఎస్సై హరీష్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని, శవాన్ని పోస్టుమార్టంకు తరలించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



బెజ్జంకి, సూర్య న్యూస్: మండల పరిధిలోని దాచారం గ్రామ అయ్యప్ప భక్త బృందం అధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో గురువారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అయ్యప్ప భక్త బృందం ఎమ్మెల్యే కవ్వంపల్లికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, ఉపాధ్యక్షుడు కర్రావుల శంకర్,మహిళా మండల అధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి, నాయకులు పులి కృష్ణ,శానగొండ శ్రవణ్,ఐలేని శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్,మానాల రవి,రంగోని రాజు,కత్తి రమేష్,వద్దకొండ శ్యామ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



బెజ్జంకి, సూర్యన్యూస్: మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభం

## అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ



జహీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం జహీరాబాద్ నియోజకవర్గంలో నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీమంత్రి చంద్రశేఖర్ అన్నారు. గురువారం నియోజకవర్గంలో అధికారులు గ్రామంలోని మహిళా భవన్ లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. అనంతరం కోహీర్ మండల పరిధిలోని కొత్తూరు (డి), చింతల్ గట్టు గ్రామంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. నియోజకవర్గంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం నుండి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్కల్, ఝరాసంగం, కోహీర్ మండల పరిధిలోని గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాందాస్, ఎంపిపి. మాధవి, ఎంపిటిసి మల్లన్న పాటిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన



మునిపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో తమ తమ సమస్యలపై ధరఖాస్తు చేసుకున్నారు. గురువారం మండల పరిధిలోని చిలపల్లి గ్రామంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తెనుమూలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా...

# సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

## -జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ నంబర్-1 ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళిక, విద్యార్థుల వర్కు బుక్,ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజనం పరిశీలించి, నాణ్యమైన భోజనం అందించాలని భోజన నిర్వాహకులకు తెలిపారు. పాఠశాలలో అన్ని విషయాలు పరిశీలించి పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులను అభినందించారు. చక్కటి టీచింగ్,లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులు బాగా అవగాహన చేసుకున్నారని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మునిపల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అంతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కారించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునిపల్లి మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ , అంతారం గ్రామ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి , యువత అధ్యక్షుడు సతీష్ కుమార్ , పిఏసిఎస్ డైరెక్టర్ మనోహర్ , నాయకులు శంకర్ గౌడ్ , మాణయ్య , శేఖర్ ఉన్నారు .

# బెజ్జంకికి చేరిన రాముని అక్షింతలు...



బెజ్జంకి,సూర్యన్యూస్ : అయోధ్యలో జరుగుతున్న శ్రీ రామ ఆలయ నిర్మాణం సందర్భంగా రామకృష్ణ తీర్థ ట్రస్ట్ అధ్వర్యంలో అక్షింతలు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్దకు గురువారం చేరాయి.ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రజలకు సంక్షేమం ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ పథకాలు అందజేస్తాం
– వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర



అందోల్ మేజర్ న్యూస్ : ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం ఆందోల్ మండల పరిధిలోని ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రభుత్వమే మీ వద్దకు వచ్చి



మీ సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించి వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం రావాలని, ప్రజలతో మమేకం కావాలని, వారి మనోభావాలను అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎన్నికలకు ముందు మహాలక్ష్మి, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, రైతు భరోసా పథకాల ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అందిస్తామని చెప్పామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల ఆరోగ్య భీమా రెండు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. మిగతా గ్యారంటీలను కూడా అతి త్వరలోనే అందిస్తామని ఆయన తెలిపారు. జనవరి 6వ తేదీ వరకు పట్టణ, గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోలేని వారు కూడా గ్రామానికి సంబంధించిన అధికారులకు వారి సమస్యలపై, పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియనేనని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ఈ ఆరు గ్యారెంటీలలో లేని హామీలను కూడా నెరవేరుస్తామని, వాటికి సంబంధించి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న వాటిలో అర్హత కలిగిన పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం తరహాలోనే ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలను అందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్, జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య, డి.ఎస్.పి రమేష్, ఎంపీడీవో సత్యనారాయణ, వ్యవసాయ అధికారి విజయరత్న తోపాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు లబ్ధి

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

అందోల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి, పార్టీ కార్యాలయంపైన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని, ఈ ప్రాంతం నుంచే ఎంపిక ఎన్నికై ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా సేవలందించారని, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అందించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్లు ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), కొరబోయిన నాగరాజు (నాని), డాకూరి శివశంకర్, దుర్గేష్, చందర్ నాయక్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం, పార్టీ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, గుర్రం కృష్ణ, చిట్యాల మధు, కోషికే రాజశేఖర్, మురళి అనీల్, నందు, భాస్కర్ అక్బర్, సైలన్, అనీల్ రాజ్, అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## ఘన సన్మాన గ్రహీత డేబా విజయ్ కుమార్‌నకు ఆత్మీయ అభినందనలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య జ్అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీశ్రీ కళావేదిక జాతీయకన్వీనర్ అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడేంలో డిసెంబర్ 16,17 తేదీలలో అట్టహాసంగా జరిగిన ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో పాల్గొన్న సందర్భంగా, శ్రీశ్రీ కళా వేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ శ్రీ డేబా విజయ్ కుమార్ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, కొల్లి రమావతి చేతుల మీదుగా ఘనసత్కారము పొందారు. ఈ సందర్భంగా ఆయనకు సన్నిహితులు ఆత్మీయ అభినందనలు తెలియజేశారు.

## ప్రజా పాలన నమోదు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్: ప్రజా పాలన దరఖాస్తు నమోదు కేంద్రాలను యాఖుత్ పుర నియోజకవర్గం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సందర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన నమోదు కేంద్రాలను పర్యటించారు. దరఖాస్తు నమోదు కేంద్రాల్లో దరఖాస్తు పత్రాలు ఇవ్వడం లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ దరఖాస్తు పత్రంలో తెప్పించి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా పాలన నమోదు కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు. అలాగే ఈనెల 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన నమోదు కేంద్రాలు ఉంటాయని తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

## ప్రభుత్వ వాగ్దానాల అమలులో అధికారుల పాత్ర కీలకం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజా పాలనలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, అధికారులు నిబద్ధతతో పని చేయాలని, ప్రభుత్వ వాగ్దానాల అమలులో అధికారుల పాత్ర కీలకమని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ 26వ వార్డు శంభీపూర్ లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన ధరఖస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :మేడ్చల్ మండలం గౌడవెల్లిలోని రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో శంభీపూర్ నివాసులు బండ శ్రీశైలం కుమార్తె వివాహ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, మేడ్చల్ కౌన్సిలర్ కౌడే మహేష్, సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు వేరేష్, తిరుమలేశ్, శ్రీశైలం, మహేష్, నరేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భవాని కాలనీలోగల శ్రీషిర్డీసాయిబాబా దేవాలయంలో సాయినాధునికి ప్రత్యేక పూజలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃభవాని కాలనీలోగల శ్రీషిర్డీసాయిబాబా దేవాలయంలో గురువారం ఆలయ పూజారి గణేష్ జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి,కాశి విశ్వనాథ్,శ్రీకృష్ణా యాదవ్ తదితరులు పాల్గొని షిర్డీసాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి గణేష్ జోషి ప్రత్యేకంగా వారికి తీర్థ,ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.

## నిజమైన అర్హులకు ఆరు గ్యారెంటీలు

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



మియాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీ నగర్ కమ్యూనిటీ హాల్ , ప్రగతి ఎనక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ సిఐ ప్రేమ్ కుమార్,సంభందిత అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలోని జేపీ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రగతి ఎన్క్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు., అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు అందేలా చూడలని, దరఖాస్తు చేసుకోదలచిన వారు మియాపూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యాలయల నందు ప్రత్యేక కౌంటర్ల లో వారికి కావలసిన పథకానికి సంబంధించినవి దరఖాస్తు ద్వారా అక్కడికక్కడే అధికారులకు ఇచ్చి రసీదు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సంభందిత అధికారులు, దుర్గా ప్రసాద్ , సమీరా,సమాఖ్య ఆర్పీలు , పలు కాలనీల వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్ ఘనంగా నివాళులు అర్పించిన జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : తాను రాజకీయంగా ఎదగడానికి నాయకులు పీజేఆర్ ముఖ్యపాత్ర పోషించారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం మాజీ సీఎల్పీ నేత దివంగత పి.జనార్ధన్‌రెడ్డి(పీజేఆర్)వర్ధంతి సందర్భంగా పాపిరెడ్డి కాలనీ, గంగారాం, హైదరనగర్, మాదాపూర్ లలో జగదీశ్వర్ గౌడ్ పీజేఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ కోసం మరి ముఖ్యంగా అప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పీజేఆర్ చేసిన కృషిని మరువలేమని అన్నారు. ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం పథకం 6 గ్యారంటీల సంబంధించి షేక్‌పేటలోని బీజేఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ వార్డ్ నెం 94లో మొదటి దరఖాస్తు ను షేక్ పేట ఎంఆర్ఓ అందిస్తున్న దరఖాస్తు దారులు.



కార్యక్రమం లో షేక్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాణ తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## ప్రజా పాలన దరఖాస్తులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి : కోట్ల శ్రీనివాస్




హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మొదటి రోజు ప్రజా పాలన దరఖాస్తు నమోదు కేంద్రాలకు టిపిసిసి జనరల్ సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ యాఖుత్ పుర నియోజకవర్గ లోని పలు ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పర్యటించారు. ఈ సందర్భంగా కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బంగారు తెలంగాణను తీసుకొస్తానని చెప్పి మాట తప్పిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బంగారు తెలంగాణను సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ స్కీముల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. ఈనెల 28 నుండి జనవరి 6 తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీని ముఖ్య ఉద్దేశం ప్రజల వద్దకే వెళ్లి సంక్షేమ పథకాలు, వారి సమస్యల ను దరఖాస్తుల రూపంలో స్వీకరించనున్నట్లు చెప్పారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు తదితర గ్యారెంటీ స్కీముల కొనసాగింపు కోసం ప్రజల నుండి 8 రోజులపాటు దరఖాస్తులు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా విజయవంతం చేయాలని కోరారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు సైతం స్కీములకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గతంలో పింఛను తీసుకుంటున్న వారు దరఖాస్తు చేయనవసరం లేదన్నారు. ప్రజాపాలన దరఖాస్తు తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## ప్రజాశ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ : కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ :ప్రజాశ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని అని, తెలంగాణవ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాలు మొదలయ్యాయని, ఐదు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందజేయడం జరుగుతుందని కోలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన 6 పథకాలని ప్రతి వార్డులోని ప్రజల్ని కలిసి ప్రతి ఒక్కరు ఈ పథకాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలకు ప్రతి వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి ఈ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించి అప్లై చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, ప్రేమ్ కుమార్‌లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, రఘు, నాని, గంగాధర్, శ్రీనివాస్‌వర్మ, నరసింహ యాదవ్‌వంశీ, కృష్ణమరాజు, విజయ్, నరసింహారెడ్డి,అనంతయ్య చౌదరి,మౌలేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకం 6 గ్యారంటీల సంబంధించి షేక్‌పేటలోని అవగాహనా కల్పిస్తూ దరఖాస్తు లను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అజహరుద్దీన్ తనయుడు అసద్, షేక్ పేట నాయకురాలు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ మహిళా కన్వీనర్ ప్రీతీ తదితరులు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# ఇది సంక్షేమ ప్రభుత్వం

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కుటుంబ ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పాలనను ప్రజలకు మరింతచేరువ చేయడంతో పాటు ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ కుటుంబ ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలనీ లోని చల్లపల్లి , అల్లదూర్గ మండలం లోని రాంపూర్ , రేగోడు మండల లోని లింగంపల్లి, గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభ లో రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,మెదక్ జిల్లా కలెక్టరు రాజర్షి షా ,తో ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీ ల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామనీ తెలిపారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఆనివార్య కారణాల వలన ఈ రోజు దరఖాస్తు ఇవ్వలేని వారు ఈ నెల 6 వ లోగా గ్రామ పంచాయతీ ,మున్సిపల్ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు. 95 శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటి పరిష్కారం కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారనీ.. ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలనీ కోరారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు. 100 రోజుల్లో అర్హులకు 6 గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు. రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,అల్లదుర్గ్ మండలం లోని రాంపూర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిపిఓ సాయి బాబు, డి ఎం అండ్ హెచ్ ఓ చందు నాయక్ ,ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పార్టీ జెండాను ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జి, అంజయ్య, ఎంపీపీ మమతఅశోక్,పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీనర్సింలు, ,రాయికోడ్ సర్పంచ్ కేదారినాథ్ పటేల్,ఉప సర్పంచ్ రామకృష్ణ,ఎంపీటీసీ మొగులప్ప, సొసైటీ చైర్మన్ నాగిశెట్టి, పటేల్, మాజీ ఏఎంసి చైర్మన్ యేసప్ప, నాయకులు బాసిత్ పాటిల్, సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సతీష్, పండరీ, అంబన్న,మరియు పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ పథకాల అమలుపై అపోహలు వద్దు, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం లోని ఎల్లపూర్,మెదక్ పట్టణం లోని ఔరంగాబాద్ గ్రామ సభలో మెదక్ ఎమ్మెల్యే డా: మైనం పల్లి రోహిత్ రావు లో కలసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామ సభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని సంభందిత అధికారులు చదివి వినిపించారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే డా: మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కచ్చితంగా ప్రతి అర్హులైన వారికి పథకాలు అందిస్తామని, గ్రామ సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేయడమే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. మీా కుటుంబం లో వ్యక్తిగా మి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఉంటూ మి కష్టాల్లో పలు పంచుకుంటామన్నరు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, ప్రజల అభివృద్ధిలో ఎలాంటి రాజకీయ పంథా అవసరం లేదన్నారు. అందరూ కలసి కట్టుగా ప్రజల అభివృద్ధే ధ్యేయం గా పనిచేయాలన్నారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని, గ్రామంలోని అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అనవసరమైన అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే అన్నారు. 6 గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్ లు లబ్ది దారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ,అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ,ప్రజా ప్రతినిధులు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది

: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రాసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరు గారెంటీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైనా గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోనికి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయుట పథకం తదితర పథకాల లబ్ధి కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తరతకుండా అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆరు గ్యారెంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని సంపూర్ణంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత ఉందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు పెండింగ్‌లో ఉన్న ఈ చాలన్ల పై రాయితీని సద్వినియోగం చేసుకోగలరు ఎస్సై వెంకట్ రెడ్డి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల ఎస్సై వెంకట్ రెడ్డి బుధవారం మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వాహనాలపై పెండింగ్ లో ఉన్న చాలన్ల పై భారీగా రాయితీ డిస్కౌంట్ ఇవ్వడం జరిగింది కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వాహనదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు, బైక్ లపై 80శాతం, తోపుడు బండ్లు,ఆర్టీసీ బస్సుల పై 90శాతం, ఆటోలు, కార్లు మొదలగు వాటిపై 60శాతం, లారీలు, ఇతర భారీ వాహనాలపై 50శాతం రాయితీని కల్పించినట్లు, ఈ చాలన్ల ను బుధవారం 27వ తేదీ నుండి జనవరి 10వ తేదీ వరకు మీసేవ ద్వారా కానీ మీ మొబైల్ ఫోన్ లో ఆన్లైన్ ద్వారా కట్టుకోవచ్చని సూచించారు.

